# ప్రజాశక్తి

శనివారం 30 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

# ఉక్కు రక్షణతో విశాఖ మరింత అభివృద్ధి

హెచ్‌పిసిఎల్ గేటు వద్ద బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకనాథం, పాల్గొన్న కార్మికులు, ప్రజలు

- మోడీ సర్కారు ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొడతాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం
- పదో రోజుకు చేరిన బైకు యాత్ర

**ప్రజాశక్తి - ములగాడ, మాధవధార విలేకరులు**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌తో విశాఖ మరింత అభివృద్ధి చెందనుందని, ఈ నేపథ్యంలో ప్లాంట్‌ను కాపాడుకోవడానికి అందరూ పోరాటంలోకి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు. ఈ నెల 20న ప్రారంభమైన ఉక్కు రక్షణ యాత్ర శుక్రవారానికి పదో రోజుకు చేరింది. మల్కాపురం, కంచరపాలెం జోన్లలో పలుచోట్ల ఈ యాత్ర సాగింది. ఎక్కడికక్కడ మహిళలు, ప్రజలు పూలు జల్లి యాత్రా బృందానికి ఘన స్వాగతం పలికారు. తొలుత పారిశ్రామిక ప్రాంతమైన మల్కాపురంలో ఈ యాత్ర ప్రారంభమైంది. శ్రీహరిపురం కోరమండల్ గేటు వద్దకు చేరుకుంది. అక్కడ జివిఎంసి, ముఠా కార్మికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. హెచ్‌పిసిఎల్ లేబర్ గేట్ వద్ద బహిరంగ సభ జరిగింది. అనంతరం పారిశ్రామిక ప్రాంతం గుండా యాత్ర సాగుతూ మాధవధార బిర్లా జంక్షన్, కంచరపాలెం ఏరియాలను కలియదిరిగింది. ఆయా చోట్ల జరిగిన సభల్లో లోకనాథం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌పై జరుగుతున్న కుట్రలను వివరించారు. విభజన చట్టంలోని హామీలను కేంద్రం అమలు చేయకుండా ఎలా నాటకాలు ఆడుతోందో తెలిపారు. మోడీ సర్కారు దేశ సంపదను అదానీ, అంబానీలకు ధారాదత్తం మిగతా 2లో..



వార్త 2లో..

డ్రైవర్లకు చెక్కు అందజేస్తున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

## వాహన మిత్ర చెక్కుల పంపిణీ

వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శ్రీనివాసరావు

## విశాఖలో భారీ క్రికెట్ బెట్టింగ్ మోసం

వార్త మెయిన్‌లో..

# రహదారుల విస్తరణపై దృష్టి

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** నగర రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్నట్టు జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె నాలుగో జోన్ పరిధిలోని జగదాంబ జంక్షన్ నుంచి పాత పోస్టాఫీసు వరకూ పూర్ణా మార్కెట్ రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు రూ.12.5 కోట్ల వ్యయంతో 2.1 కిలోమీటర్ల మేర 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటించి ఆ దిశగా అడుగులు వేస్తున్నందున రోడ్ల రద్దీని తగ్గించేందుకు విస్తరణ అవసరమని తెలిపారు. పూర్ణా మార్కెట్ రోడ్డులో ఎన్నో వాణిజ్య సముదాయాలు ఉన్నందున రోడ్డు విస్తరణ అవసరమన్నారు. ఎన్నో ఏళ్ల నుండి విస్తరణకు నోచుకోలేదని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విస్తరణ పనులతో జగదాంబ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రద్దీని తగ్గించుకోగలమని తెలిపారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ఏకకాలంలో అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మిగతా 2లో..


ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు

ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో సేవలందించి అందరి మన్ననలు పొంది. నేడు ఉద్యోగవిరమణ చేస్తున్న శ్రీ జక్కాన సత్యనారాయణ గార్కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

శ్రీ జక్కాన సత్యనారాయణ గారు

Winch Operator, C.H.D., Traffic Dept., V.P.A., Visakhapatnam

VDLB & Dock Workers' Union CITU/WTWFI Visakhapatnam.



ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ తెరుకూటి అప్పలరాజు - భాగ్యలక్ష్మి దంపతులు

Vizag Steelplant Asst. General Manager

Engineering Shops and Foundary (Electrical)

విధి నిర్వహణలో అంకిత భావాన్ని ప్రదర్శించి, ఉన్నత స్థానాలకు ఎదిగిన మీరు మాకు ఆదర్శం.

ఉద్యోగ జీవితంలోనూ.. ఉద్యమ జీవితంలోనూ..

మీ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం.

కుమారులు : తెరుకూటి అనుదీప్

తెరుకూటి వెంకట చైతన్య



ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ జక్కాన సత్యనారాయణ-రాములమ్మ దంపతులు

Winch Operator, C.H.D.,Traffic Dept., V.P.A., Visakhapatnam

ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో సేవలందించి అందరి మన్ననలు పొంది.

నేడు ఉద్యోగవిరమణ చేస్తున్న శ్రీ జక్కాన సత్యనారాయణ గార్కి శుభాకాంక్షలు తెలియజేస్తూ...

UNITED PORT & DOCK EMPLOYEES UNION (CITU), Visakhapatnam



ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ జక్కాన సత్యనారాయణ-రాములమ్మ దంపతులు

Winch Operator, C.H.D.,Traffic Dept., V.P.A.,Visakhapatnam

VDLB & DW యూనియన్ అధ్యక్షులు, CHD, Co-Op సొసైటీ ఉపాధ్యక్షులు మరియు WTWFI వర్కింగ్ కమిటీ మెంబర్

ఉద్యోగ నిర్వహణలో సేవలందించి కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి అందరి మన్ననలు పొంది మాకు మంచి భవిష్యత్తు ఇచ్చి నేడు ఉద్యోగవిరమణ చేస్తున్న మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీ భావిజీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ...

అమ్మ, నాన్న : శ్రీమతి & శ్రీ జక్కాన సత్యం-ముత్యాలమ్మ

మామగారు : శ్రీ సబ్బవరపు సోములు - (లేటు) అక్కులమ్మ

కుమార్తెలు అల్లుళ్లు

గోరుపూటి వరలక్ష్మీ - వెంకటరావు మనుమరాళ్లు : జాగృతి, సునయన

వంగపండు సత్యవతి - భాస్కర్ మనమడు : గీత్‌చరణ్

బైలపూడి సుగుణ - శ్రీను మనుమరాళ్లు : దీపాన్ష, కేయాన్ష

మొదటి పేజీ తరువాయి..

ఉక్కు గేయాలను ఆలపిస్తున్న కళాకారులు

## ఉక్కు రక్షణతో విశాఖ మరింత అభివృద్ధి

చేస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్లాంట్‌ను అమ్మేస్తాం.. లేదంటే మూసేస్తాం అని బహిరంగంగా ప్రకటిస్తున్నా రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనలు కిమ్మనకపోవడం దారుణమన్నారు. ప్లాంట్‌లోకి ఎవరు అడుగు పెట్టినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ఆకలి, నిరుద్యోగం పెచ్చరిల్లుతున్నాయన్నారు. త్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను పోరాటాలతో నిలబెట్టుకుంటామన్నారు. ప్లాంట్ ప్రజల సంపదని, మోడీకి అమ్మే హక్కు లేదని అన్నారు. అక్టోబర్ 5న స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మల్కాపురం జోన్‌లో జరిగిన సభల్లో సిపిఎం నాయకులు పి.పైడిరాజు, ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, భాస్కరరావు, బాబూరావు, సత్యారావు, ఆర్.విమల పి.వరలక్ష్మి, రాజేశ్వరి, అన్నపూర్ణ, కల్యాణి దొడ్డమ్మ, ఆదిలక్ష్మి, కె.నూకరాజు దేవరాజు బి.తాతాజీ, వాసు, వై.గంగాధర్, కంచరపాలెం జోన్‌లో జరిగిన సభల్లో బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, కూన వెంకటరావు, అప్పారావు, ఎం.ఈశ్వరరావు, ఎస్.శ్రావణ్, ఎ.పుష్పాంజలి సాహూ, ఒ.విజయ, సనపల రామ్‌గోపాల్‌రావు, పి.శ్రీదేవి, పివి.రమణ, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను ముంచుతున్నది బిజెపి కాదా ?

### సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు

**విశాఖ కలెక్టరేట్ :** స్టీల్‌ప్లాంట్‌ను ముంచుతున్నది కేంద్రంలోని బిజెపి కాదా ? అని సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు ప్రశ్నించారు. అక్టోబర్ 5న 'చలో స్టీల్‌ప్లాంట్' పేరిట కూర్మన్నపాలెం జంక్షన్ సమీపంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద తలపెట్టిన ఉక్కు రక్షణ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన శుక్రవారం జగదాంబ దరి నండూరి ప్రసాదరావు భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను బలహీనం చేసే ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయన్నారు. ఉత్పత్తిని 40 శాతం తగ్గించి గత ఏడాది రూ.3900 కోట్లు నష్టం రావడానికి బిజెపి సర్కారే కారణమన్నారు. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్‌లకు లాభాలు వచ్చాయని, నాణ్యమైన స్టీల్ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న విశాఖ స్టీల్‌కు మాత్రం ఎందుకు నష్టాలొచ్చాయని ప్రశ్నించారు. ముడిఖనిజం రాకుండా అదానీని అడ్డుపెట్టుకున్నారని విమర్శించారు. ఎన్ఎండిసి నుంచి ముడిఖనిజం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతోందన్నారు. బ్లాస్ట్‌ఫర్నేస్ - 3ను జిందాల్ స్టీల్‌కు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. గతంలో బిఎస్ఎన్ఎల్‌ను బలహీనపర్చి రిలియన్స్‌కు అప్పగించిందన్నారు. విశాఖ స్టీల్‌ను జిందాల్, పోస్కోలకు అప్పగించడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అదానీ గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విజయవాడ పేలస్‌లో కలవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు చేపట్టిన బైకు యాత్రకు ఉత్తరాంధ్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు, పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

## రహదారుల విస్తరణపై దృష్టి

కార్పొరేటర్లు కె.అప్పలరత్నం, విల్లూరి భాస్కరరావు, బిపిన్ కుమార్ జైన్, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లు సింహాచలం, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజినీరు సత్యనారాయణరాజు, కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కళాసీల కూలి రేట్లు పెంచాలి

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** ఆర్‌టిసి కార్గో అభివృద్ధికి నిరంతరం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, ఆర్‌టిసి యాజమాన్యం నిర్లక్ష్యం విడవకుంటే లైసెన్స్ కళాశీలు సమ్మెకు సిద్ధం కావాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పిలుపునిచ్చారు. ద్వారకా బస్ స్టేషన్ ఆర్‌టిసి పార్శిల్ కార్యాలయం ఎదుట ఆర్‌టిసి లైసెన్స్ పోర్టర్స్ రాష్ట్ర ఫెడరేషన్ పిలుపు మేరకు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎపిపి కార్గో లైసెన్స్ కూలీల యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటాన ఆనంద్, నాయకులు ఎస్.అక్కునాయుడు, కె.రామానాయుడు. అర్.అప్పల నాయుడు, ఎన్.జగన్, ఆర్.నాయుడు పాల్గొన్నారు.

# వాహన మిత్ర చెక్కుల పంపిణీ

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** వాహన మిత్ర పథకంలో భాగంగా సొంత వాహనంగల ఆటో, మినీ క్యాబ్ డ్రైవర్లకు రూ.10 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ అయినట్టు విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. శుక్రవారం విజయవాడలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా విశాఖలో కలెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం అమలులో గత నాలుగు దఫాలుగా జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని వెల్లడించారు. అనంతరం వాహన మిత్ర లబ్ధిదారులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పెట్రో కెమికల్ అథారిటీ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మి, నగరాల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పిల్లా సుజాత, యాత కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పిల్లా సుజాత, జాయింట్ రవాణా కమిషనరు వడ్డీ సుందర్, ఉప రవాణా కమిషనరు జిసి.రాజారత్నం, రవాణా శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**దేవరాపల్లి :** స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ వాహన మిత్ర చెక్కులను లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం పంపిణీ చేశారు. ఆటో, టాక్సీ, క్యాబ్, మాక్సి క్యాబ్, వాహన యజమానులు, డ్రైవర్ల సంక్షేమానికి ఈ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా రూ.13,41,30,000 కోట్లు చెక్కును 13,590 మంది లబ్ధదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, ఆర్డీఓ చిన్నికృష్ణ వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వాహన మిత్ర పథక లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విత్తన బంతులతో మేలు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లు అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయ ఆవరణలో దేశీయ అడవి విత్తనాలను ఉపయోగించి మట్టి, పేడ కలిపిన విత్తన బంతులను స్వయంగా తయారు చేసి జివిఎంసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విశాఖ నగరంలో ఉన్న కొండలపై సుమారు రెండు లక్షల విత్తన బంతులను అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున నేవల్ అధికారుల సహకారంతో హెలికాప్టర్ ద్వారా జారవిడువనున్నట్టు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెత్తాచెదారం లేని స్వచ్ఛమైన విశాఖ నగరాన్ని తీర్చిదిద్దేందుకు జివిఎంసి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో విశాఖను పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు నగర పౌరులు స్వచ్ఛభారత్ అంబాసిడర్లు, ఎన్జీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ఈ విత్తన బంతుల ద్వారా పశుపక్షాదులకే కాక సమస్త జీవరాసులకు ఆహారం, వసతి ఆరోగ్యం ఏర్పడుతుందని, అనేక ఔషధ గుణాలు ఉన్న 30 రకాల జాతులకు చెందిన విత్తనాలతో తయారుచేసిన విత్తన బంతులను తయారు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు, కార్యదర్శి నల్లనయ్య, డిసిఆర్.ఫణిరామ్, జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన బంతులను అందజేస్తున్న మేయర్

# మురికివాడల ముసుగులో టిడిఆర్ కుంభకోణాలు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** విశాఖలో మురికివాడల ముసుగులో టిడిఆర్ కుంభకోణాలు జరుగుతున్నాయని, తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిళ్లతో ఇష్టారాజ్యంగా టిడిఆర్‌లు ఇస్తున్నారని జనసేన కార్పొరేటర్ పితల మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం ఉదయం మేఘాలయ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ సీతమ్మధార సమీపంలోని రేసపువానిపాలెంలో 3.87 ఎకరాల బిలాల్ కాలనీలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఆంధ్ర బ్యాంక్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ ముసుగులో రూ.వెయ్యి కోట్లు టిడిఆర్‌కు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విజయసాయిరెడ్డి, తదితరులు వేర్వేరు చోట్ల ఇదే ప్రయత్నాల్లో ఉన్నారని చెప్పారు.

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**E.P. 217/2019 in O.S. 1336/2015**

Between :
**Mandapaka Ram Mohan** ...Decree Holder
And
**Kasireddy Akshaya** & 2 others ...Judgment Debtors

**వేలం ప్రకటన**

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటార్ల యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తేది. **30-10-2023**న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది. **30-10-2023** ఉదయం గం॥**10.30** ని॥ల నుండి **సా॥5.00గం॥**ల మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలచిన ఆసక్తి గలవారు పైతేదిన, పైతెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

**SCHEDULE OF PROPERTY**

All that site measuring an extent of 60 Sq.yards or 50.167 Sq.Mtrs being undivided and unspecified share out of the total extent of 500 Sq.yds together with Flat No.TF-2 measuring 1500 Sft. (inclusive of common areas and balconies) in Third Floor and 100 Sft Car Parking in Stilt Floor of " Sri Sai Ganesh Residency" being Plot No.49 of T.P.No. 27/71 popularly known as Murali Nagar, Tenneti Nagar covered by S.Nos.43/2 and 44 of Madhurawada Village with in the limits of GVMC and Dwarakanagar Sub Registration District and bounded by: **East** : Plot No.48, **South:** 60 Feet Wide Road, **West:** Plot No.50, **North:** Simhachalam Devasthanam Land & Hill.

**Boundaries of Flat No. TF-2 in Third Floor: East:** Open Setback Space, **South:** Common Staircase & Lift, **West:** Open Setback Space, **North:** Open Setback Space.

**DHR Value** : **Rs. 25,00,000/-**
**Amin Value** : **Rs. 17,00,000/-**
**JDR Value** : Not furnished

(By Order of the Hon'ble Court)
**V.D.V.N. MURTY & V.S. MEGHANAA NAIDU**
**Advocates** Visakhapatnam. **Cell: 9848404247**

**IN THE HONORABLE COURT OF THE 4Th ADDITIONAL DISTRICT JUDGE CUM SC&ST COURT AT SRIKAKULAM**
**MVOP 70/2023**

Between:
**Gondu yerramnaidu @Yarranna Naidu** --petitioner
And: **Nammi Appala Madhavarao & 2 others,** --Respondents

To,
**R-2. Nammi Appala Madhavarao,** S/o Surappadu, Hindu, aged about years, Owner of the Vehicle Bearing No. AP31 TH 0729, R/o. Door No.9-40-32, Sangivalasa, Nammivani peta Village, Bheemunipatnam Mandal, Visakhapatnam District.

That the above named Petitioner has filed the above M.V.O.P. for claiming compensation under M.V. Act, against you and 2 others and the same is posted to **05-10- 2023** for your appearance before the Honourable Court. Therefore you are hereby directed to appear before the Honourable Court on **05-10-2023 at 10-30 A.M.,** either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

**GONDU PRASADARAO**
**Advocate,**
**SRIKAKULAM.**

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 178 / 2021**

**బిట్వీన్:**
పొలమరశెట్టి శ్రీను . . . వాది
**అండ్:**
తురాయి అప్పారావు మరియొకరు . . . ప్రతివాదులు
**టు:**
**2వ ప్రతివాది:** తురాయి పద్మావతి, భర్త అప్పారావు, హిందూ, వయసు 40 సం॥లు, గృహిణి, గవర్నమెంట్ స్కూల్ వద్ద, వాడ్రాపల్లి విలేజ్, మునగపాక మండలం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో కోర్టు వారు పంపిన సమన్లుమీరు అందుకోనందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తేది: 09-10-2023**కి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయరు గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

**బి.వి.ఎస్.కె.విశ్వనాథం**
అడ్వకేట్, అనకాపల్లి.

**IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE, AT ANAKAPALLE**
**I.A. 385 / 2022 in O.S. 60 of 2014**

**Between:**
Barla Kumari and others . . . Petitioners / Plaintiffs
**And:**
Gandi Pydithallamma (died) and others . . . Respondents/Defendants
**To**
**R-5:** Chokkakula Pyditallamma, W/o. Venkata Rao, Mallunaidupalem, Subbavaram Mandal, Anakapalle District.

**I.A.NOTICE**

The Plaintiffs/ Petitioners filed the above petition seeking to pass a final decree in terms of preliminary decree by partitioning of Schedule Properties and the above petition stands posted to **Dt. 11-10-2023** for your appearance. Hence you are hereby directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10-30 A.M. on Dt. 11-10-2023** the matter will be proceeded in your absence.

**P.A.NARASIMHAM**
Advocate,
Anakapalle
Cell : 9440025466

Anakapalle
Dt. 29-09-23

**IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: CHODAVARAM**
**O.S. 4/2023**

**Between :**
**Canara Bank,**
**R. Bhimavaram Branch,**
Butchayyapeta Mandal, Visakhapatnam Dist., Rep. by its Branch Manager ...Plaintiff
**And:**
**SRK Cloth Readymade,** Rep. by its Proprietor: Sri Y.S. Nageswara Rao & Another ...Defendants

**SUMMONS**

To,
**D-1: SRK Cloth Readymade,** Rep. by its Proprietor: Sri Y.S.Nageswara Rao, H.No.17-16, Vyapara Veedhi, Andhra Bank, Chodavaram Mandal, Visakhapatnam District.
**D-2: Yagadasu Ganga Bhavani,** W/o. Y. Siva Nageswara Rao, H.No.13-88, Vyapara Veedhi, Andhra Bank, Chodavaram Mandal, Visakhapatnam District.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-11-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **03-11-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**Smt. P. NAGINI,** Advocate
Visakhapatnam.

### మూల కణ పరిశోధనలపై

## గీతంలో జాతీయ సదస్సు

సదస్సు ప్రారంభిస్తున్న డాక్టర్ నాగేంద్రప్రసాద్

**ప్రజాశక్తి- మధురవాడ:** మూలకణ పరిశోధనలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ ప్రారంభించారు. బయోటెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు, పరిశోధకులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ షేక్ ఖాసీంబీబీ, సదస్సు కోకన్వీనర్ ఆర్.గోపీనాథ్ పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎమ్‌బి) శాస్త్రవేత్త డాక్టర్ బి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, కంటిలో కార్నియా చికిత్సలో మూలకణాల ప్రాధాన్యతను తెలిపారు. గీతం బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ మళ్ళ రామారావు రొమ్ముకేన్సర్ మూల కణాలపై మాట్లాడారు.. అమెరికాలోని టెక్సాస్‌లోని ఎఅండ్ఎమ్ విశ్వవిద్యాలయం రీసెర్చి డైరక్టర్ ప్రొఫెసర్ ప్రేమ్‌కుమార్ బి.సగంటి అంతరిక్షంలోకి వెళ్ళే వ్యోమగాములలో శారీరక మార్పులు, రేడియేషన్ ప్రభావంపై తమ పరిశోధనలను వివరించారు. ఈసందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన బయోటెక్నాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.పద్మావతి దొరోతిని ఘనంగా సన్మానించారు.

## సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

**ప్రజాశక్తి- సీతమ్మధార :** ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించినట్లు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె.రాజు తెలిపారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా సమస్యలను సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎన్ఆర్ఐ వైద్యకళాశాలలో హార్ట్‌డేలో పాల్గొన్న డాక్టర్లు

**ప్రజాశక్తి - తగరపువలస:** మారుతున్న జీవనశైలి కారణంగా హృదయ సంబంధిత వ్యాధులు, సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ కరుణాకర్ అన్నారు. స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక రక్తపోటు, మూత్ర పిండాలు, దంత సంబంధిత వ్యాధులు గుండె జబ్బులకు దారితీస్తాయన్నారు. విశాఖ మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ హేమంత్‌కుమార్ బెహరా మాట్లాడుతూ, హార్ట్ సేవర్స్ పేరిట దేశవ్యాప్తంగా సిపిఆర్ శిక్షణ ప్రారంభినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గుండెపోటుకు గురైన వెంటనే సిపిఆర్ చేయడంపై అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షరీఫ్, డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు

**ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో...**

**తగరపువలస:** గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంగివలస, ఎన్ఆర్ఐ వైద్యకళాశాలలో విద్యార్థులకు వైద్య కళాశాల డీన్ డాక్టర్ పివి.సుధాకర్ అవగాహన కల్పించారు. శుక్ర వారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని కాలేజీలో నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, కార్డియాలజిస్ట్‌లు ఆకుల రవి, సుజిత్ కుమత్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు

# దాతలిచ్చిన పరికరాలు నిరుపయోగం

### అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం

నిరుపయోగంగా మినరల్ వాటర్‌ప్లాంట్

నిర్లక్ష్యంగా పడేయడంతో తుప్పు పట్టిన వాటర్ ట్యాంకు

**ప్రజాశక్తి- సింహాచలం:** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్యదైవం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం దాతలు ఇచ్చిన పరికరాల వినియోగంలో నిర్లక్ష్యపై తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తులకు అందుబాటులో ఉంచాల్సిన వాటిని మూలకుచేర్చి, పాడైపోయేలా చేస్తున్న అధికారుల నిర్వాకంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించేందుకు రూ.లక్షల ఖర్చుపెట్టి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టినా, దేవస్థానం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మూలకు చేరి నిరుపయోగంగా మారింది.. వాటర్ ప్లాంట్ ట్యాంకులు కేశఖండన శాల పక్కన ఉన్న భవనంపై పడేయడంతో, స్టెయిన్‌లెస్ స్టీల్ డ్రమ్ములు, వాటర్ ట్యాంక్ తుప్పు పట్టింది. దాతలు విరాళాలుగా ఇచ్చిన వస్తువులపై దేవస్థానం అధికారులు దృష్టి పెట్టకపోవడంతోపాటు వాటి వినియోగంలో నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం ఇవన్నీ కలిసి, దాతలిచ్చిన పరికరాలన్నీ ఎటూ కాకుండా పాడైపోతున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు.

సింహాద్రి అప్పన్న దర్శనానికి వచ్చేభక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని వికలాంగుల కోసం ఇచ్చిన వీల్‌చైర్లు, బ్యాటరీ కారు, ఇలా దాతలిచ్చిన అనేక పరికరాలన్నీ వినియోగంలో లేకపోవడంతో అవన్నీ పాడైపోతునాన్నయని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనాదేవస్థానం అధికారులు కళ్లు తెరిచి, కేశఖండనశాల వద్ద నిర్లక్ష్యంగా పడేసిన రక్షితనీటి ప్లాంటు పరికరాలతోపాటు వీల్‌చైర్లు, బ్యాటరీ కారు, ఇతరత్రా దాతలిచ్చిన పరికరాలను బాగుచేయించి, భక్తులకు వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై దేవస్థానం, దేవాదాయశాఖ అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

## 2న అహింసా దినోత్సవాన్ని జరుపుకుందాం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పూర్వ విసి బాలమోహన్‌దాస్

**ప్రజాశక్తి- సీతమ్మధార :** మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమనిబివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మొనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ ప్రతినిదులు అన్నారు. శుక్రవారం స్థానిక లంకపల్లి బుల్లయ్య కాలేజీ గాంధీయన్ సెంటర్ సెమినార్ హాల్‌లో ఆయా సంస్థలు రూపొందించిన వాల్‌పోస్టర్లను గాంధీయన్ సెంటర్ అధ్యక్షులు, నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు సభ్యులైన ప్రపంచదేశాల్లో గాంధీజయంతిని అహింసా దినంగా జరుపుకుంటున్నారన్నారు. ప్రతిఒక్కరూ చిన్నతనం నుంచే శాంతి, సామరస్యం పెంపొందించుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు..గాంధీయన్ సెంటర్ సహాయకార్యదర్శి సత్యమూర్తి పాల్గొన్నారు.

# గుండె జబ్బులపై అప్రమత్తత అవసరం

### పలుచోట్ల ప్రపంచ హృదయ దినోత్సవం

**ఆనందపురం :** ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం, లీడర్ స్వచ్ఛంద సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వేములవలస కూడలిలోని ఉత్తరాంధ్ర ఆర్ఎంపి జోనల్ కార్యాలయం నుంచి గ్రామీణ వైద్యులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం మాట్లాడుతూ, సక్రమంగా లేని ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం గుండె జబ్బులకు కారణమౌతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుల సంఘం జోనల్ అధ్యక్షులు జంగం జోషి, జిల్లా కార్యదర్శి కెఎన్.రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోగిస గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రామకోటేశ్వరరావు, స్థానిక మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి,కోరాడ వరలక్ష్మి, రఘు, వినోద్, కార్యవర్గ సభ్యులు జయరాం, గౌరి, రాధిక, పోలీస్‌సిబ్బంది రాజశేఖర్, ఆదినారాయణ. పాల్గొన్నారు

**ఆరిలోవ :** గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అపోలో వైద్యులు పేర్కొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆరిలోవ హెల్త్‌సిటీ, అపోలో ఆసుపత్రి సమావేశ మందిరంలో అవగాహన నిర్వహించారు. అపోలో కార్డియాలజిస్టుల నిపుణులు డాక్టర్ డి.కె.బారువా, డాక్టర్ ద్వివేది, డాక్టర్ చక్రధర్, డాక్టర్ రవికాంత్ గుండె వ్యాధుల లక్షణాలు, గుండె పోటు వచ్చే ముందు కలిగే ఇబ్బందులు, గ్యాస్ట్రిక్, గుండె నొప్పికి మధ్య తేడాలపై అవగాహన కల్పించారు. బిపి, సుగర్, కొలస్ట్రాల్, ఫ్యామిలీలో ఎవరైకైనా గుండె సంబంధిత వ్యాధులుంటే, వైద్యులను సంప్రదించి, తరచూ గుండె పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలకు వ్యాయామం, ఆటలపై ఎక్కువ శ్రద్ధ తీసుకునేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం, యోగా, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో యాజమాన్యం గుండెకు సంబందించిన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకునే వారికి రూ 4,999 లు విలువ చేసే ప్యాకేజీని కేవలం రూ 999 లకే అందిస్తోందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుండె జబ్బులపై అవగాహనకు శుక్రవారం ఉదయం ఆర్‌కె బీచ్ కాళీమాత ఆలయం నుంచి వైఎంసిఎ వరకు వాక్‌థాన్ నిర్వహించారు కార్యక్రమంలో డాక్టర్ పాణిగ్రహి, డాక్టర్ శశాంక్ చండూరి, డాక్టర్ టి.అనురాధ, డాక్టర్ జయదీప్ త్రివేది, డాక్టర్ భార్గవి

మాట్లాడుతున్న అపోలో కార్డియాలజిస్ట్‌ల బృందం

### ప్రకృతి సిద్ధ ఔషధ పరిశోధనలకు

# పరస్పర సహకారం

### గీతంతో బొటానిక్ హెల్త్ కేర్ ఎంఒయు

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

**ప్రజాశక్తి- మధురవాడ :** ప్రకృతిసిద్ధ ఔషధ పరిశోధనలలో పరస్పరం సహకారంతో అధ్యయనాలను నిర్వహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కర్ణాటక కేంద్రంగా గల బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కన్సల్టెన్సీ, కొలాబరేషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్ తరన్‌దాస్, బొటానిక్ హెల్త్‌కేర్ లిమిటెడ్ గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ హెచ్ఎన్.శివప్రసాద్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

ఈ సందర్భంగా గీతం కన్సల్టెన్సి, కొలాబరేషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ పరిశ్రమలతో మెరుగైన సంబంధాలకు గీతం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పరిశోధనల ద్వారా రానున్న సంవత్సరాలలో గీతం ప్రపంచ ఖ్యాతిని పొందాలన్న లక్ష్యంతో ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామన్నారు. దీనికోసం గీతం ఆధ్వర్యంలో విశాఖ, హైదరాబాద్, బెంగళూరులలో మూర్తి పేరిట భారీవ్యయంతో అధునాతన ప్రయోగశాలలను నెలకొల్పుతున్నట్లు వెల్లడించారు. బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ బిజినెస్ డవలప్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ హెచ్.ఎన్.శివప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన ఔషధ ఉత్పత్తులలో తమకు ఇరవైఏళ్ల అనుభవం ఉందన్నారు.

ప్రపంచంలోని అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, కెనడా, దక్షణకొరియా, యూరప్ తదితర దేశాలలో తమకు శాఖలు ఉన్నాయన్నారు. గీతంతో సంయుక్త పరిశోధనలను నిర్వహించడానికి తాము ఆసక్తితో ఉన్నామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్‌తరన్‌దాస్ మాట్లాడుతూ ఫార్మసీ పరిశోధనలలో తమ ఫ్యాకల్టీ సభ్యులు వివిధ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారన్నారు. బొటానికల్ హెల్త్‌కేర్ సంస్థతో సంయుక్త అధ్యయనాలు జరుపుతామన్నారు. కార్యక్రమంలో గీతం కన్సల్టెన్సీ, కొలా బరేషన్స్ డిప్యూటీ డైరక్టర్ సోంభట్‌శాస్త్రి, గీతం స్కూల్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా, డాక్టర్ సునీత పాల్గొన్నారు.

## తుంగ్లాం గేటు తెరిచేందుకు కృషి

**ప్రజాశక్తి -గాజువాక:** తుంగ్లాం గ్రామం వైపు ఉన్న బీహెచ్ఇఎల్ పెద్ద గేటు తెరవడానికి తనవంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు తెలిపారు. శుక్రవారం తుంగలం గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ తుంగ్లాం, కాపు తుంగ్లాం చుక్కవానిపాలెం మూడు గ్రామాల ప్రజల సౌకర్యార్థం అటువైపునున్న భెల్ పెద్ద గేటును 24 గంటలు తెరిచి ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో మాట్లాడతానని భరోసానిచ్చారు. మూడు గ్రామాల ప్రజల రాకపోకల ఇక్కట్లు తొలగించేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని జివిఎల్ భరోసానిచ్చారు. కార్యక్రమంలో 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు.. భగత్‌సింగ్

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** చిన్న వయసులోనే ఉద్యమ బాట పట్టిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని ప్రభుత్వ మహిళా ఇంటర్ కాలేజీ హిస్టరీ లెక్చరర్ శంకరరావు అన్నారు. పిడిఎస్ఒ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి సభ ప్రభుత్వ మహిళా ఇంటర్ కళాశాలలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమంలో భగత్ సింగ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. నేడు సమాజంలో జరుగుతున్న దోపిడీ, అన్యాయాలపై ఆయన స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటం ఉధృతం

నిరసన తెలియజేస్తున్న సెవెన్ హిల్స్ ఆసుపత్రి కార్మికులు

ప్రజాశక్తి -కలెక్టరేట్: సమస్యల పరిష్కారానికి పోరాటాన్ని ఉధృతం చేస్తామనిసెవెన్ హిల్స్ కార్మికులు స్పష్టం చేశారు. సిఐటియు సీనియర్ నాయకులు వై. రాజు మాట్లాడుతూ, సిఐటియు ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ ఎదురుగా 20 రోజులుగా నల్లబ్యాడ్జీలు ధరిస్తూ కార్మికులు నిరసన తెలియజేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు .అంతేకాక జాయింట్ లేబర్ కమిషనర్ ఆదేశాలను కూడా పెడచెవిన పెట్టేలా సెవెన్‌హిల్స్ యాజమాన్యం వ్యవహరి స్తోందని మండిపడ్డారు. దీంతో యాజమాన్యం దిగొచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఇందులో భాగంగానే మూడు షిఫ్టుల్లోనూ కార్మికులు విధులకు హాజరయ్యేందుకు వెళ్లే ముందు ఒక అరగంట, అలాగే డ్యూటీ దిగిన తర్వాత అప్పుడొక అరగంట మూడు షిఫ్టులలో కూడా ఈ నిరసన తెలుపుతారన్నారు. యాజమాన్యం దిగి రాకపోతే,ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్ కార్మికుల నాయకులు నాయుడు, వెంకటరావు, బాలసంధ్య, లక్ష్మి, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, భవన నిర్మాణ కార్మిక నేత కె.నరసింగరావు పాల్గొన్నారు.

# ఉత్తమ లాజిస్టిక్ సేవలే లక్ష్యం

## అదానీ గంగవరం పోర్టులో లోకో మోటివ్‌ల ప్రారంభం

లోకోమోటివ్‌ల ప్రారంభోత్సవంలో పోర్టు ప్రతినిధులు, కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : అదానీ గంగవరం పోర్టు ఓడరేవులో వేర్‌హౌస్ సౌకర్యాలను మెరుగుపరచడం, ఉత్పాదకత సామర్థ్యం పెంపొందించడం ద్వారా వినియోగదారులకు అత్యుత్తమ లాజిస్టిక్ సేవలను అందించాలనే లక్ష్యంతో రెండు అధునాతన లోకో మోటివ్ డబ్ల్యుడిజి3ఎలను ఏర్పాటు చేసినట్లు పోర్టు ప్రతినిధి తెలిపారు. శుక్రవారం వాటిని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, గంగవరం పోర్టులో లోకోమోటివ్‌ల ఏర్పాటుతో గూడ్స్ రవాణా మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడం సంస్థ పురోభివృద్ధిని సూచిస్తోందన్నారు. అత్యాధునిక లోకోమోటివ్‌ల ఏర్పాటుతో కార్గో హ్యాండ్లింగ్ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, వేర్‌హౌస్ సదుపాయాన్ని అభివృద్ధి చేయడం, పోర్టులో అంతర్గత గూడ్స్ రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించడం, మెరుగుపరచడం ద్వారా రాబోయే రోజుల్లో వినియోగదారులకు మెరుగైన సేవలను ఆదానీ గంగవరం పోర్టు అందిస్తుందని వెల్లడించారు.

# 200 మందికి ఉచిత దంత పరీక్షలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: వాసవి క్లబ్ వాల్తేర్ కపుల్స్ ఆధ్వర్యంలో ద్వారకా పౌర గ్రంథాలయంలో గురువారం ఉచిత దంత వైద్యశిబిరం జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వీ డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ ఆకాంక్ష పాల్గొని 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కందుల నాగ రాజు, ప్రెసిడెంట్ కెవి రాజ్‌కుమార్, సెక్రటరీ జి.శంభు, ట్రెజరర్ పి. వినోద్ కుమార్, ప్రోగ్రాం ఛైర్‌పర్సన్ జి. సత్యవేణి, వీ డెంటల్ హాస్పిటల్స్ డైరెక్టర్ కే ఎమ్ కే రమేష్, కార్పొరేట్ మేనేజర్ కె.పృథ్వీ రాజ్, ధరణి పాల్గొన్నారు.

# ఉక్కు రక్షణ సభ జయప్రదానికి సన్నాహాలు

## పోరాట కమిటీ ఆధ్వర్యాన సమావేశం

సమావేశంలో పాల్గొన్న పోరాట కమిటీ నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా వచ్చేనెల 5న కూర్మన్నపాలెం వద్ద నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం ఉక్కునగర స్టీల్ సిఐటియు కార్యాలయంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశంలో భవిష్యత్ కర్తవ్యాలలో భాగంగా బహిరంగ సభ జయప్రదం, స్థానిక స్టీల్ యాజమాన్యం ఏకపక్ష వైఖరికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలనే నిర్ణయాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సభ జయప్రదానికి సన్నాహాలు ముమ్మరం చేశారు.

ఈ సందర్భంగా పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలంటూ కార్మికుల ప్రయోజనాలపై స్టీల్‌యాజమాన్యం ఆటలాడుతోందని, వైఖరి మార్చుకోకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలోఉక్కు రక్షణ బైక్‌యాత్ర ఉత్తరాంధ్రలో ప్రజా చైతన్యం కలిగించిందని,5న సీతారాం ఏచూరి బహిరంగసభతో ఉద్యమానికి మరింత ఊపిరి వస్తుదని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కోకన్వీనర్ జె అయోధ్యరామ్, ప్రతినిధులు వైటి దాస్, మసేన్‌రావు, గణపతి రెడ్డి, వరసాల శ్రీనివాస్, డి సురేష్‌బాబు, సిహెచ్ సన్యాసిరావు, బి కామేష్, ముత్యాలు, పి శ్రీనివాసరాజు, దాలినాయుడు, కరణంసత్యారావు, వి ప్రసాద్, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నేత పుల్లయ్య, ఒబిసి అసోసియేషన్ అధ్యక్షులు బి అప్పారావు, యువ కార్మికులు కోరాడ వెంకటరావు, రాజా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### స్వామినాథన్, సీతామహాలక్ష్మిలకు నివాళి

హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతికి ఉక్కు పోరాటకమిటీ నేతలు నివాళులర్పించారు. అలాగే స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాతృమూర్తి సీత మహలక్ష్మి అకాల మరణానికి సంతాపం వ్యక్తం చేశారు.ఆహార రంగంలో స్వయంసమృద్ధి సాధించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కృషిని పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నరసింగరావు కొనియాడారు. రైతాంగ ఉద్యమాలను మరింత ఉధృతం చేయడమే స్వామినాథన్‌కు ఇచ్చే ఘననివాళి అన్నారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ తల్లి సీతామహాలక్ష్మి సేవలు అనిర్వచనీయమని కోకన్వీనర్ నీరుకొండ రామచంద్రరావు కొనియాడారు.

# నేడు అప్పలరాజు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి -గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్, ఎలక్ట్రికల్ విభాగంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విధులు నిర్వహించిన తెరుకూటి అప్పలరాజు ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1963, సెప్టెంబర్ 12న అక్కిరెడ్డిపాలెంలో జన్మించిన అప్పలరాజు, ఏడవ తరగతి వరకు అక్కిరెడ్డిపాలెం యుపి పాఠశాలలోనూ, పదవ తరగతి గాజువాక హైస్కూల్లో పూర్తి చేశారు. 1986లో పాలిటెక్నిక్‌లో ఉత్తీర్ణత సాధించారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సీనియర్ ఆపరేషన్ ట్రైనీగా ఉద్యోగంలో చేరిన అప్పలరాజు, 1986 డిసెంబర్‌లో జార్జిమాన్, తర్వాత జూనియర్ ఆఫీసర్, మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా వివిధ హోదాల్లో ప్రమోషన్లు పొంది విధులు నిర్వహించి, ఈ నెల 30న శనివారం ఉద్యోగవిరమణ చేయనున్నారు. గాజువాకహైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నప్పుడు డివైఎఫ్ఐతో అనుబంధం పెంచుకున్న అప్పలరాజు, 1988లో సిఐటియులో చేరారు. ఉద్యోగం చేస్తుండగానే ఒకసారి ట్రిప్ అధ్యక్షునిగానూ, తర్వాత డైరెక్టర్‌గానూ సేవలందించారు. అప్పలరాజుకు భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమారులు అనుదీప్, వెంకటచైతన్య ఉన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా అప్పలరాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

అప్పలరాజు, భాగ్యలక్ష్మి దంపతులు

# ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన

జెసిఎస్ కన్వీనర్లను సత్కరిస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి -సీతమ్మధార : జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు సూచించారు. శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వివిధ సంస్థల డైరెక్టర్లు, నిర్వహించిన సమావేశంలో జగనన్న సురక్షతోపాటు, నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల బీమా రిజిస్ట్రేషన్ శతశాతం పూర్తిచేసి, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విశాఖ ఉత్తరం మొదటి స్థానం సాధించిన సందర్భంగా జెసిఎస్ మండల కన్వీనర్లకు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజని, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్‌అలీ, కెవిఎన్.శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మండల అధ్యక్షులు జివి.రమణి, కృష్ణారావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, పైడి రమణ, పీలా వెంకటలక్ష్మి, కె.పి రత్నాకర్, పి.సునీత, దుప్పలపూడి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీష్, అమర్ రెడ్డి, మురళీకృష్ణ రెడ్డి, వసంతల అప్పారావు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు.శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలోభీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల వైసిపి నేతలు, అధికారులు పాల్గొన్నారు

# బాలల హక్కుల పరిరక్షణ నగరంగా విశాఖ

## - నగర పోలీసు కమిషనర్ రవిశంకర్

ప్రజాశక్తి- కలెక్టరేట్: బాలల హక్కుల పరిరక్షణ నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామని నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ అన్నారు. సిపిగా బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శుక్రవారం ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నగరంలోని బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. బాలల భిక్షాటన, బాలకార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహలు, ఫ్రెండ్లీ పోలీసు స్టేషన్లు, నగరంలో నమోదౌతోన్న బాలల నేరాలు, వాటికి కారణాలు, ప్రభావిత అంశాలపై మాట్లాడారు..ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, భద్రతకు నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. బాలల స్నేహపూర్వక పోలీసుస్టేషన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు వేస్తున్నామన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ.బాలల హక్కుల పరిరక్షణ నగరంగా తీర్చిదిద్దేందుకు కమిషన్‌కు పోలీసుల సహకారం అవసరమన్నారు. భేటీలో జిల్లా ప్రొబేషనరీ ఆఫీసర్ ఎం.శరత్ పాల్గొన్నారు.

# గడపగడపలో సమస్యల ఏకరువు

గడపగడపలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలో ఆనందపురం పంచాయతీ పొడుగుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోభాగంగా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతోపాటు సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా దొంతల వారి కల్లాలు వద్ద రోడ్డు పనుల్లో భాగంగా కంకరవేసి నాలుగేళ్లుగా వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించారు. 32కుటుంబాలున్న కాలనీలో అనేకమందికి ఇళ్ళు, ఇళ్లపట్టాలు మంజూరు కాలేదని వాపోయారు.

తాగునీటి కోసం పైపులన్నీ వేసి నాలుగేళ్లుగా వదిలేశారని, ఇప్పటికైనా పూర్తి చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ చందక.లక్ష్మి, ఉప సర్పంచ్ బంటుబిల్లి రమణమ్మ, సచివాలయ కన్వీనర్ షిణగం చిన్నరామారావు, పెద్ద రామారావు, దొంతల వెంకటనారాయణ, శ్రీను, ఆర్ ఐ మణికంఠ, విఆర్ఒ అప్పలరాజు, ఎఇ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## 12వ వార్డులో గడపగడపకూ..

ఆరిలోవ : 12వ వార్డు ఆరిలోవ టిపిసి పాయింట్, క్రాంతినగర్ ప్రాంతాల్లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యంలో వైసిపి తూర్పు సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ పాల్గొని, గడప గడపకూ వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు వైసిపి సీనియర్ నాయకులు చొక్కర శేఖర్, కన్నేటి సుబ్బా రెడ్డి, అర్జున్, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు, పతివాడ వెంకటలక్ష్మి విక్టర్, బోని శ్రీనివాసరావు, బోని శివరామకృష్ణ, మోహన్ పాల్గొన్నారు.

# రూ.102 కోట్లతో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
- తూతూ మంత్రంగా సాగిన మహజన సభ
- రైతులకు మాట్లాడే అవకాశమివ్వని వైనం
- ప్రోత్సాహకాలు శూన్యం

మహజన సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**ప్రజాశక్తి-చోడవరం**

పంచదార అమ్మిన ధరతో సుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి సాధ్యం కాదని, అనుబంధ పరిశ్రమగా ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని, దీనికి రూ.102 కోట్లతో ప్రతిపాదనలకు తయారయ్యాయని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని గోవాడ చక్కెర కర్మాగారం మహాజన సభ ఫ్యాక్టరీ ఆవరణలో శుక్రవారం జరిగింది. జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముత్యాల నాయుడు మాట్లాడుతూ తగ్గిన క్రషింగ్ శాతాన్ని పెంచవలసిన ఆవశ్యకత ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ గత సీజన్‌కి సంబంధించి రూ.12.50 కోట్లు బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ కింద విడుదల చేసిందని తెలిపారు. పది రోజుల్లో రైతులు, కార్మికులకు బట్వాడా జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి లభించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు మాట్లాడుతూ అందరూ కలిసి ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు, రైతులు సిరిగిరిశెట్టి చిన్న వెంకయ్య దొర మాట్లాడారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఎమ్‌డి వి.సన్యాసినాయుడు ఆర్డీవో చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డంకిగా మారిన వర్షం**

మహాజన సభకు వర్షం అడ్డంకిగా మారింది. మధ్యాహ్నం రెండు గంటల నుండి వర్షం ప్రారంభం కావడంతో నాలుగు గంటలకు సభ ప్రారంభమైంది. మళ్లీ వర్షం కురవడంతో రైతులు సభా ప్రాంగణం నుండి వెనుదిరిగారు. కొంత మంది కుర్చీలు తలపై వేసుకొని సభలో ఉన్నారు. వర్షం కారణంగా మహాజనసభ తూతూ మంత్రంగానే ముగిసింది.

**రైతులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు**

మహాజన సభలో మాట్లాడడానికి రైతులకు అవకాశం ఇవ్వలేదు. గతంలో మహాజనసభలో ముందుగా రైతులను మాట్లాడించేవారు. కాని ఈ ఏడాది ఒక్క రైతుకి అవకాశమిచ్చి, తర్వాత ప్రజాప్రతినిధులు మాట్లాడారు. మరో వైపు అనకాపల్లి డిఎస్‌పి ఆధ్వర్యంలో సుమారు 150 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా బాంబు స్క్వాడ్ తనిఖీలు చేశారు. ఈ క్రమంలో గుర్తింపు కార్డుల పేరుతో చాలామంది రైతులను పోలీసులు మెయిన్ గేటు వద్ద ఆపడంతో రైతులు ఘర్షణకు దిగారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలుగ చేసుకుని రైతులందరినీ పంపించాలని ఆదేశించారు.

**ప్రోత్సాహకం సున్నా**

మహాజనసభలో పాత బకాయిలు గురించి ప్రోత్సాహకం గురించి కనీస ప్రస్తావన లేదు. గత సీజన్‌కు సంబంధించిన ప్రోత్సాహకం ఒక్క రూపాయి కూడా ప్రకటించలేదు. అందరూ కలిసి ఫ్యాక్టరీ అభివృద్ధికి పాటుపడాలని, భవిష్యత్తులో ఫ్యాక్టరీ ఆర్థికంగా పరిపుష్టి చెందితే మంచి ధర వస్తుందని కలెక్టర్, మంత్రి బూడి రైతులకు హితబోధ మాత్రం చేశారు.

**మహాజన సభకు తగ్గిన రైతులు**

గతంలో సుగర్ ఫ్యాక్టరీ మహాజన సభ అంటే రైతులందరూ ప్రత్యేకంగా పనికట్టుకుని ఎంతో ఉత్సాహంగా గ్రామాల నుండి తరలి వచ్చేవారు. ఈ మహాజన సభకు అటువంటి హడావుడా ఏమీ కనబడలేదు. సభా ప్రాంగణంలో సుమారు 4000 కుర్చీలు ఏర్పాటు చేయగా, సగం కుర్చీలు కూడా నిండలేదు.

## వైసిపి బహిరంగ సభలా జరిగింది : రైతు సంఘం

రైతులకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వని మహాజన సభ వల్ల ఏమిటి ప్రయోజనమని రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు ప్రశ్నించారు. కేవలం వైసిపి బహిరంగ సభలా దీనిని నిర్వహించారని మండిపడ్డారు. రెండేళ్లగా ఫ్యాక్టరీకి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, అవినీతిని అరికట్టాలని రైతు సంఘం పోరాటం చేస్తుందని, ఈ సభలో రైతులకు మాట్లాడే అవకాశం ఇచ్చి ఉంటే పలు సూచనలు చేసేవారమని తెలిపారు.

రామారావును అభినందిస్తున్న హెచ్ఎం, పీడీ, టీచర్లు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కొరువాడ విద్యార్థి ఎంపిక

**ప్రజాశక్తి- కె.కోటపాడు**

మండలంలోని కొరువాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిహెచ్.రామారావు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 26న మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామారావు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తరపున రామారావు పాల్గొంటాడని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.దేముళ్ళు తెలిపారు. ఈ సందర్భంగా రామారావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కమలా కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



లాస్యను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

## ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు లాస్య

**ప్రజాశక్తి - పరవాడ**

మండలంలోని దేశపాత్రునిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కూండ్రపు లాస్య ప్రభుత్వం వారు నిర్వహించిన ఖేలో ఇండియా ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. తెలంగాణాలో జరుగు జాతీయ పోటీల్లో పాల్గొనడానికి కాకినాడలో జరుగు శిక్షణా కార్యక్రమానికి లాస్య వెళ్తుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ సుజాత, పాఠశాల పిడి ఆర్ దేవి, సోషల్ ఉపాద్యాయులు త్రినాథ రావు లాస్యను అభినందించారు.

ఎంపీ డాక్టర్ సత్యవతికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతి

**ప్రజాశక్తి -మునగపాక రూరల్ :** స్థానిక కృష్ణంరాజు కాలువ గట్టుకు ఆనుకొని కాలువ మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతులు అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతికి శనివారం ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కాలువ మీదుగా ఉన్న బ్రిడ్జి చిన్నది కావడం వలన కాలువ అవతల ఉన్న భూముల్లో చెరకు, వరి తదితర పంటలను దరికి చేర్చేందుకు పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పక్క గ్రామం అరబుపాలెం మీదుగా రెండు కిలోమీటర్లు వెళ్లి పంటలను తీసుకురావడానికి సరైన మార్గం లేక పలు అవస్థలు పడుతున్నామని, కనీసం ట్రాక్టర్ వెళ్లేందుకు అవకాశం ఉండే విధంగా పార్లమెంటు నిధుల ద్వారా నూతన బ్రిడ్జికి నిర్మాణం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆడారి గణపతి అచ్చం నాయుడు, కాశి బాబు, పెంటకోట జగ్గప్పారావు, పెంటకోట జోగినాయుడు, ఆడారి శ్రీరాములు, శంకర్, భాస్కర్ రాజు, పెంటకోట జగన్నాథం మాస్టారు ఉన్నారు.

## నేడు జిల్లా గొర్రెలు మేకల పెంపకందారుల సహకార యూనియన్ సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి-అనకాపల్లి :** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గొర్రెలు మేకలు పెంపకందారుల సహకార యూనియన్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10గంటలకు అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా దొడ్డి రామునాయుడు భవన్‌లో జరుగుతుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు గంట శ్రీరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. గొర్రెలు మేకలు పెంపకం దారులు సమస్య పరిష్కారం కోసం ఈ సమావేశంలో చర్చించి వాటికి పరిష్కారం కోసం తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## సమస్యలపై 'జగనన్నకు చెబుదాం'లో సిపిఎం వినతి

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న సిపిఎం నేత వెంకన్న

**ప్రజాశక్తి- దేవరాపల్లి**

దేవరాపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పలు సమస్యపై సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న వినతిపత్రం అందజేశారు. దేవరాపల్లిలో దాదాపుగా 18 వేల మంది జనాభా నివసిస్తున్నారని, గ్రామంలోని శారదా నది వడ్డున శ్మశాన వాటికకు, రెల్లివీధి శ్మశానవాటికు కనీసం రహదారి సౌకర్యాలు లేకపోవడం శోచనీయమన్నారు. శారదానది ప్రవాహం వస్తే నది దాటలేక నదిలోలోనే శవాలను వదిలి పెడుతున్నారన్నారు. వెంటనే ఈ శ్మశాన వాటిలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. మండలంలోని వాలాబు, గర్సింగి గిరిజన గ్రామాలకు గతంలో పోడు ఫారెస్టు భూములకు అతుకుబడి పట్టాలిచ్చినా, అత్యధిక మందికి సర్వే జరిపి వదిలేశారని తెలిపారు. అలాగే చింతలపూడి, వీరభద్రిపేట, కోరాడ, నేరెళ్ళపూడి, బోడిగరువు, తామరబ్బ, పళ్ళపు కోడాబు, కొండకోడాబు గ్రామాల్లో అత్యధిక మంది గిరిజనులు పోడు భూములు సాగుచేస్తున్నారని పేర్కొన్నారు. వెంకటరాజుపురం, మారేపల్లి, గర్సింగి, వాలాబు, తామరబ్బ, చింతపూడి పంచాయతీల్లో బంజరు భూములు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ భూములకు వెంటనే సర్వే జరిపి అసైన్డ్ చేసి అతుకుబడి పట్టాలు ఇవ్వాలని వెంకన్న కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## నవోదయ రెండో జాబితాలో పిఎంఎన్ విద్యార్థుల ఎంపిక

**ప్రజాశక్తి-వడ్డాది :** బుచ్చయ్యపేట మండలం వడ్డాది పిఎంఎన్ స్కూలు నలుగురు విద్యార్థులు నవోదయ విద్యాలయ సమితి వారు ప్రకటించిన రెండవ జాబితాలో ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో గున్నెంపూడికి చెందిన ముచ్చకర్ల నిహారిక, చోడవరంకు చెందిన టిఎస్ఎస్.శ్రీకర్, రాజాంకు చెందిన కోన హేమనందు, వేండిచర్లకు రెందిన ఎలిశెట్టి గౌతు సాగర్ ఉన్నారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ పి రమణ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, స్థానిక నాయకులు అభినందించారు.

ముచ్చకర్ల నిహారిక, కోన హేమనందు

ఎలిశెట్టి గౌతుసాగర్, టిఎస్ఎస్.శ్రీకర్

## బధిరులకు రూ.25 వేల ఆర్థిక సహాయం

**ప్రజాశక్తి- అనకాపల్లి**

మన శరీరంలో అన్ని అవయవాలు ఎంతో ముఖ్యమని, వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల సతీష్ పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించబోయే అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవంలో భాగంగా బదిరుల జిల్లా అసోసియేషన్ సభ్యులకు రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం సతీష్ అందజేశారు. అలాగే స్థానిక జీవీఎంసీ పరిధి 82 వార్డు నరసింగరావుపేట బాల గణపతి సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయకుని నవరాత్రి ఉత్సవాలకు ముత్యాల సతీష్ ధన సాయం చేశారు. దీనిలో భాగంగా అన్న సమారాధన కొరకు కిరాణా ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందించారు. వస్తు, ధన రూపేనా ఆర్థిక సాయం అందిస్తున్నందుకు ముత్యాల వెంకటేశ్వరరావు, ఆయన తనయులు రాజేష్ బాబు సతీష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, సంజూ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ముత్యాల సతీష్

యుపిహెచ్‌సి డాక్టర్, సిబ్బందితో కమిషనర్ కొండలరావు

## నేడు పెద్దపల్లిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లిలో శనివారం ప్రారంభించడానికి ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కొండలరావు తెలిపారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన యుపిహెచ్‌సిలో జరిగే ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 6 సచివాలయాల పరిధిలో చేపట్టిన ఇంటింటి సర్వే ప్రకారం 8,232 మందిని స్క్రీనింగ్ చేయగా అందులో 1,146 మంది రకరకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులను గుర్తించినట్లు పేర్కొన్నారు. వారిని స్పెషలిస్టు డాక్టర్ల సమక్షంలో తుది పరీక్షలు జరిపి మందులు అందిస్తామన్నారు. దీర్ఘకాలిక రోగులను కెజిహెచ్, ఎన్టీఆర్ ఆసుపత్రులతో పాటు ఆరోగ్యశ్రీ వర్తించే ప్రైవేటు ఆసుపత్రులకు పంపి శస్త్రచికిత్సలకు సిఫార్సు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేస్‌షీట్స్‌తో పాటు టోకెన్లు అందుకున్న రోగులంతా ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొనాలని యుపిహెచ్‌సి డాక్టర్ దివ్యగౌతమి విజ్ఞప్తి చేశారు.

## డైట్‌లో 'స్మార్ట్ ఇండియా హాక్‌థాన్'

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా ప్రీ హాక్‌థాన్ 2023లో భాగంగా విద్యార్థులకు ఏఐసీటీఈ తరపున స్మార్ట్ ఇండియా హాక్‌థాన్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్మార్ట్ ఆటోమేషన్, ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్, వ్యవసాయ, స్మార్ట్ వెహికల్స్, ఫుడ్ టెక్నాలజీ తదితర రంగాలలో అనేక ఐడియాలను ప్రతిపాదించారు. విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత అంశాలు పెంపొందించడానికి ఇలాంటి ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు తెలిపారు. అందరికీ అందుబాటు ధరల్లో ఎక్కడి నుంచైనా వినియోగించుకునేలా ఉండాలని విద్యార్థులు రకరకాల ఉత్పత్తులను తయారు చేయడానికి ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి ఈవెంట్స్ ఉపయోగపడతాయని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి అడ్వైజర్ డాక్టర్ కె.సుజాత, కన్వీనర్ డాక్టర్ ఎ.నళిని కుమారి, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు పాల్గొన్నారు.

## భోగలింగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి- అనకాపల్లి : గవరపాలెంలోని శ్రీభోగలింగేశ్వర స్వామి వారి దేవాలయం హుండీని శుక్రవారం లెక్కించారు. గత ఏడు నెలలకు గాను రూ.64,574 ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కీర్తి ఆదినారాయణ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ఆర్‌విఎస్ఎన్ గౌరీ, ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, ధర్మకర్తలు కొణతాల త్రినాధరావు, వాసుపల్లి తాతయ్యలు, కొణతాల కృష్ణంరాజు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి : డిసిఎంఎస్ 49వ మహాజనసభ శుక్రవారం కార్యాలయంలో జరిగింది. ముందుగా డిసిఎంఎస్ వ్యవస్థాపకులు బొడ్డేడ అచ్చినాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్‌కు ముందుగా నివాళులర్పించారు. దీనికి అధ్యక్షత వహించిన డిసిఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో సంఘ ఆవరణలో జన ఔషధ కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. పెట్రోల్ బంకు పోలీస్ అనుమతులు తప్ప, మిగతా శాఖల అధికారులు అనుమతులు ఇచ్చారని, ఈ సమస్యపై ఉన్నతాధికారితో చర్చించి పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బిజినెస్ మేనేజర్ ఐవీ రమణమూర్తి, డైరెక్టర్లు పాండ్రంగి అప్పారావు, బంగారు అప్పలనరసమ్మ, పిళ్లా దాశరథ నరసింహారావు, నంద్యాల సుకరయ్య, గుమ్మడి సత్యదేవ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

పారిశుధ్య కార్మికులను సత్కరించిన డిప్యూటీ సిఎం బూడి తదితరులు

ప్రజాశక్తి-దేవరాపల్లి

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి మెయిన్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి పారిశుధ్య నిర్వహణపై నినాదాలు చేశారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి మంత్రి బూడి, జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇరువురు పారిశుధ్య కార్మికులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు మంత్రి టీ, కాపీలు ఇచ్చి గౌరవించారు. అంతకుముందు స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో చిన్నికృష్ణ, డిపిఓ శిరీష రాణి, జెడి మోహన్‌రావు, డిపిఆర్‌సి నాగలక్ష్మి, జెడ్‌పి స్త్రీ శిశు సంక్షేమ స్థాయి కమిటీ చైర్మన్ ఈర్లె అనురాధ, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పిటిసి కర్రి సత్యం, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపిటీసీ మొల్లి కృష్ణమూర్తి, డాక్టర్ సింహాచలం నాయుడు, కె.వి.రమణ, తహసీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపిడీవో సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక ఎస్సై డి.నాగేంద్ర ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# తల్లిని పట్టించుకోని తనయుడు

## గ్రామంలోనే భిక్షాటన

ప్రజాశక్తి బుచ్చయ్యపేట

ఈ ఫొటోలో కనిపిస్తున్న వృద్ధురాలు పేరు మొల్లి దేవుడమ్మ. మండలంలోని ఆర్.శివరాంపురం గ్రామం. ఆమె వయస్సు సుమారు 70 సంవత్సరాలు. భర్త మొల్లి అప్పన్న 20 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అల్లారి ముద్దుగా పెంచిన కొడుకు అప్పలనాయుడు తల్లిని పట్టించుకోలేదు. తన కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని ఆ వృద్ధురాలు కన్నీరుమున్నీరుగా విలపించింది. ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పింఛను అందిన మూడు నాలుగు రోజుల పాటు అన్నం, పానీయాలు పెడుతున్నారని, అనంతరం పట్టించుకోకపోవడం ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో గ్రామంలో తెలిసిన వారి ఇళ్లల్లో అన్నం అడుక్కొని తింటున్నట్లు వాపోయింది. తన పేరుతో పక్కా ఇల్లు ఉందని, ఆ ఇంట్లో కుమారుడు, కోడలు, వాళ్ళ పిల్లలు వుంటున్నారని తెలిపింది. ఈ నేపథ్యంలో తెలిసిన వారి ద్వారా సోషల్ మీడియా ద్వారా తన కుమారుడు అప్పలనాయుడు, కోడలు లక్ష్మిపై ఫిర్యాదు చేసింది.

బాధిత వృద్ధురాలు దేవుడమ్మ

## బొగ్గు లారీల కాలుష్యాన్ని అరికట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి - పరవాడ

మండలంలోని లంకెలపాలెం, పరవాడ మధ్య అనేక గ్రామాలు బొగ్గు లారీల కాలుష్యంతో అల్లాడుతున్నారని, వెంటనే బొగ్గు లారీల కాలుష్యాన్ని అరికట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అచ్యుతాపురం ఎస్ఇజెడ్, ఫార్మాసిటీ, హిందూజా పరిశ్రమలకు అధిక లోడ్లతో బొగ్గు లారీలు రాత్రి పగలు యథేచ్ఛగా రాకపోకలు సాగించడంతో రోడ్లన్నీ బొగ్గు మయమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికలోడులతో వెళ్తున్న బొగ్గు లారీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డుకి ఇరువైపులా అనేక బొగ్గు లారీలు రాంగ్ పార్కింగ్ చేస్తున్న కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. బొగ్గు లారీలు వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో దూళి పడడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు, వెంటనే బొగ్గు లారీలపై ఆర్టీవో, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సంకల్ప ఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పరవాడ

మండలంలోని పెదముషిడివాడ గ్రామంలో సంకల్ప ఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ 4వ వార్షిక మహాజన సభ శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పరవాడ హార్టికల్చర్ ఆఫీసర్ లావణ్య మాట్లాడుతూ సంకల్పఫల రైతు కంపెనీకి 15 లక్షల విలువ గల పంట సేకరణ కేంద్రం (కలెక్షన్ సెంటర్) మంజూరు చేశామని, నిర్మాణం కొంత వరకు పూర్తయిందని తెలిపారు. రైతుల పంటలను మార్కెటింగ్ చేసుకోవడానికి వెహికిల్ ఇస్తామన్నారు. జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుజాత మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో వ్యవసాయ సంబంధిత సేవలు అందించాలనే సంకల్పంతో దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 18 గ్రామాల్లో 551 మంది రైతులకు వ్యవసాయ సేవలు అందిస్తున్నారన్నారు. ఆర్థిక సంవత్సరం జరిగిన లావాదేవీలు, ముఖ్యాంశాలను సీఈఓ యం.వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె నుండి హారిక, చైర్మన్ జాగృతి కన్సల్టెన్సీ వివి సుబ్రహ్మణ్యం, అగ్రి కన్సల్టెంట్ రెడ్డి నాయుడు, శీతిని అప్పారావు, మాటూరి రమణమ్మ పాలక వర్గ సభ్యులు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- కె.కోటపాడు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో కాంద్రేగుల శశిదేవి కోరారు. ఆమె శుక్రవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30 తేదీ నుంచి అక్టోబరు 28వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అన్ని వ్యాధులకు సంబంధించి వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఆర్థిక సాయం అందిస్తున్న గొంతిన శ్రీనివాసరావు

## అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కశింకోట

మండలంలోని సుందరయ్య పేట పంచాయతీ పరిధి ఆనందపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బండారు సన్యాసమ్మ, చెప్పాక అప్పలరాజుకు ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున రూ.20వేలు ఆర్థిక సాయం రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, నెయిసంశెట్టి రమణారావు, ఉలింగల రమేష్, మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు, మేడిశెట్టి వెంకట రమణ, ఎస్‌కె.బాబర్, జెర్రిపోతల నూకునాయుడు, అంగ్ర ప్రసాద్, నారిపల్లి ప్రసాద్, రెడ్డి సూర్య నారాయణ పాల్గొన్నారు.

## కూలి రేట్లు పెంచాలని ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి

స్థానిక ఆర్‌టిసి కార్గో అభివృద్ధికి నిరంతరం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఏఐటియూసీ ఆధ్వర్యాన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆర్టీసీ పార్సిల్ కార్యాలయం ముందు శుక్రవారం ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ రాష్ట్ర ఫెడరేషన్ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ మాట్లాడుతూ ఎపిపిడి లో ఆర్‌టిసి కార్గోలో, బస్టాండ్‌లో పనిచేయు లైసెన్స్ కూలీలకు గత అగ్రిమెంటు 2021 ఫిబ్రవరిలో జరిగిందన్నారు. 2 సంవత్సరాలకు ఒక్కసారి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచే సాంప్రదాయం ఉన్నా, అగ్రిమెంటు 2023 ఫిబ్రవరి ఆఖరు నాటికి పూర్తయినా లైసెన్స్ కూలీల రేట్లు పెంచలేదన్నారు. దీనిపై కార్గో సిటిఎం వారికి తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. వెంటనే కూలి రేట్లు పెంచాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పైలా తాతబాబు, కె.లక్ష్మణ, జె.నాయుడు, జి.అప్పలనాయుడు, ఎన్. శ్రీనివాస్, ఏ.కృష్ణ, యం.రమణ, కె. అప్పారావు, ఏ.ఈశ్వరరావు, టి.నాయుడు, జి.దేముడు, సాంబ, శ్రీను పాల్గొన్నారు.

## జిపిఎస్‌తో మరోసారి మోసం

ప్రజాశక్తి- అనకాపల్లి

తాము అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని గత ఎన్నికల్లో హామీ అమలు చేయకుండా మోసం చేసిన జగన్‌రెడ్డి, ఇప్పుడు జిపిఎస్ పేరుతో మరోసారి మోసం చేయడానికి చూస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో జిపిఎస్ బిల్లుని తేవడంతో సిపిఎస్ ఉద్యోగుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ విధంగా మారిందన్నారు. ఇది ముమ్మాటికీ ఉద్యోగులకు ద్రోహం చేయడమేనని పేర్కొన్నారు పేరుకి మాత్రమే గ్యారెంటీ పెన్షన్ స్కీం కానీ ఇందులో పెన్షన్ కి గ్యారెంటీ లేదన్నారు. రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగులను తమ గుప్పెట్లో ఉంచుకోవడంతో సహా అనేక మెలికలు పెట్టడం వారిని మాయ చేయడమేనని ఆరోపించారు. మందబలం ఉంది కదా అని శాసనసభలో తీర్మానం చేసి ఆమోదిస్తే వచ్చే ఎన్నికల్లో వారి తడాఖా ఏమిటో చూపించి తీరుతారని జగదీష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో వేదుల సూర్యప్రభ, నడిపల్లి గణేష్, కాంద్రేగుల సత్యనారాయణ, సూరే సతీష్, పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి- మునగపాక రూరల్

వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో పట్టాదారు పాస్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. జెడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపిపి మళ్ల జయలక్ష్మి, సర్పంచ్ దిమ్మల అప్పారావు చేతుల మీదగా పాస్ పుస్తకాలను భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ పాలిమేర గణేష్, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, టెక్కలి వీర కొండలరావు, ఆడారి కాశి బాబు, బొడ్డేడ మహేష్, డీటీలు కిషోర్, పడాల్, సర్వేయర్ అప్పారావు, వీఆర్వో బిందు తదితరులు పాల్గొన్నారు.

చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే గణేష్

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:**మున్సిపాలిటీ 2వ వార్డ్ కు చెందిన కోనా వసంత కుమారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2 లక్షల 20 వేలు చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బాధితురాలికి శుక్రవారం అందజేశారు. బాధితురాలైన కోన వసంతకుమారి తన పిల్లల అనారోగ్య నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఆపరేషన్ నిమిత్తం అత్యధిక మొత్తంలో సొమ్ము వెచ్చించారు. నిరుపేద అయిన ఆమె ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తగిన సహాయం మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆమెకు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు యాకా శివ, రెండవ వార్డ్ కౌన్సిలర్ నాని, ఆదినారాయణ పాల్గొన్నారు.

# హౌసింగ్, విద్యుత్‌శాఖ అధికారులపై ఆగ్రహం

## -మండల సమావేశంలో సభ్యుల నిలదీత

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

**ప్రజాశక్తి -రావికమతం:**హౌసింగ్, విద్యుత్‌శాఖ అధికారుల తీరుపై మండల సమావేశంలో సభ్యులు నిలదీశారు. రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పైల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రీ సర్వేలో అవకతవకలు జరిగినట్లు పి పొన్నవోలు, కవగుంట సర్పంచులు వీ.రాజారావు డి.సూర్యకుమార్ వరహాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. గృహ నిర్మాణ బిల్లులు తక్షణమే అందజేయాలని కోమిరా, కవకుంట సర్పంచులు రవికుమార్, సూర్య కుమారి వరహాలు హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. పలు గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు పి.ఆర్ బిల్లులు చెల్లించలేదని ఎమ్మెల్యే ధర్మశ్రీకు పలువురు ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేశారు. రావికమతం మండలంలో మండల స్థాయి విద్యుత్తుశాఖ అధికారులను పక్కనపెట్టి వడ్డాది ఏడి పెత్తనం చెలాయించడంపై కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళా పథకానికి సంబంధించి విద్యుత్తు లైన్స్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ ఏడి తాత్సారం చేయడంపై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సభలో ప్రస్తావించారు. గ్రామ పంచాయతీలలో కొత్తగా లైన్లో వేసినప్పుడు కనీసం సర్పంచులకు సమాచారం లేకుండా ఇస్టానుసారంగా లైన్లు వేయడంతో పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు ధర్మశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.రావికమతం నుంచి తోటకూరపాలెం, తట్టబంద నుంచి సీతయ్యపేట, పంగిడి, రావికమతం నుంచి కింతలికి వెళ్లే రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో వీటి పనులను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండల స్థాయి నాయకత్వం, సర్పంచులు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, గృహసారథులు, వైద్య సిబ్బంది, అందరీ సమన్వయంతో గ్రామాలలో శిబిరాలను ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 22 రోజులపాటు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, వైఎస్ ఎంపీపీలు రమణ, భవాని ప్రసాదు, తహసీల్దారు ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, కోపరేటివ్ అధ్యక్షులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎంవిఆర్ ప్రతినిధులు

## ఎంవిఆర్ సేవలపై ప్రచారం

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్** :మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎంవీఆర్ ట్రస్ట్ సభ్యులు ఇంటింటికి వెళ్లి ఎంవిఆర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ ట్రస్ట్ సేవా సభ్యులు సూర్య, నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి నానాజీ మాట్లాడుతూ, రానున్న కాలంలో ఎంవీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారని ఆయనను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. వినాయకుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని గబ్బాడ, గవిరంపేట వినాయకుని మండపాల వద్ద అన్న సమారాధన కార్యక్రమాలకు ఎంవిఆర్ ట్రస్ట్ నుండి బియ్యం విరాళం ఇచ్చారు.

పర్యవేక్షిస్తున్న ఆచార్యులు

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**ప్రజాశక్తి- నక్కపల్లి:**మండలంలోని పెదబోదుగల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు విశ్వేశ్వరరావు, భగవాన్, కక్కిరాల సురేష్‌లు తెలిపారు.తెలుగు ఉపాధ్యాయులు ఎన్‌విఎస్ ఆచార్యులు ఈ పోటీలను పర్యవేక్షించారు. 8,9,10 తరగతిలకు చెందిన విద్యార్థులకు ఆచార్య దేవోభవ అనే అంశంపై ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు తెలిపారు. వచ్చేనెల 15 న మండలస్థాయి, 25న జిల్లా స్థాయి, నవంబర్ 5 న రాష్ట్ర స్థాయిలోను ఎంపికచేసి మొదటి మూడు స్థానాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సి.హెచ్. సత్యనారాయణ, ఆచార్యులు ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి పాల్గొన్నారు.

# కోటవురట్లలో భారీ వర్షం

**ప్రజాశక్తి-కోటవురట్ల:**మండలంలో శుక్రవారం ఒకేరోజు మూడు కాలాలు దర్శనమిచ్చాయి. తెల్లవారు జామున మంచు సోయగం, మధ్యాహ్నం సమయంలో వేసవి తలపించే ఎండ, సాయంత్రం భారీ వర్షం కురియడంతో మండలంలో వింత వాతావరణం చోటు చేసుకుంది. దీంతో మండల వాసులు వింత అనుభూతి పొందారు. మధ్యాహ్నం వరకు ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలకు ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కురిసిన భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. గడిచిన నెల రోజులుగా సరైన వర్షం లేక పోవడంతో మెట్ట ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన చెందారు. శుక్రవారం కురిసిన వర్షానికి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కురుస్తున్న వర్షం

# టిడిపి నేతల నిరసనలు

రావికమతంలో ఆందోళన చేస్తున్న నేతలు

**ప్రజాశక్తి -యంత్రాంగం:**:మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు బాబుతో నేను కార్యక్రమాన్ని అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో ఆ పార్టీ నేతలు చేపట్టారు.

**రావికమతం:** మండలంలో మేడివాడ గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం చేపట్టారు. జనసేన చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పివీఎస్ఎన్ రాజు, పలువురు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ, తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండనాయుడు, బంటు శ్రీను, మేడివాడ సర్పంచ్ వజ్రపు శివ, గోర్లి సాంబ శివ, గొర్లి విజయ్ కుమార్, రావికమతం సర్పంచ్ గెంజి మోదినాయుడు, జనసేన రావికమతం మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, బల్జి మహారాజు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు యలక మళ్ళిబాబు, జెర్రిపోతుల నానాజీ పాల్గొన్నారు.

**నక్కపల్లి:**మండలంలోని వెదుళ్ళపాలెంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొప్పిశెట్టి బుజ్జి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు శాంతి, నాయకులు పెద్దిరెడ్డి రమేష్, ఆకేటి సత్యనారాయణ, కొప్పిశెట్టి జగదీశ్వర రావు, ప్రగడ వీరబాబు , పద్మ, కరణం కాసులమ్మ, రోకళ్ళ కాసులమ్మ, సాంబయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**యలమంచిలి:** మెయిన్ రోడ్డులో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, నియోజకవర్గం ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నరసింగరావు, రాజాన నారాయణమ్మ, కొలకులూరి విజయబాబు, ఇత్తంశెట్టి రాజు, ఆడారి ఆదిమూర్తి, సాంబశివరావు పాల్గొన్నారు.

**పరవాడ :** మండలంలోని 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో శుక్రవారం ఒకరోజు నిరాహార దీక్ష టిడిపి వార్డు అధ్యక్షులు మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, నాయకులు వియ్యపు చిన్న, అట్టా సన్యాసి అప్పారావు పాల్గొన్నారు.

**అనకాపల్లి :** స్థానిక కాయగూరలు, అరటి పండ్లు మార్కెట్లలో బాబుతో నేను కార్యక్రమం శుక్రవారం మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు, వర్తకులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి.

**అనకాపల్లి :** చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎడ్లబండ్లతో టిడిపి కార్యాలయం రింగ్ రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెకె.వివి నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, నడిపల్లి గణేష్, సూరే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**కె.కోటపాడు :** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేపట్టిన నిరాహార దీక్షకు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ మేరకు దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రణవ్ గోపాల్‌తో మాట్లాడారు.

**మాధవధార :** తప్పుడు కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసిన ఆర్థిక నేరాల్లో నిందితుడు, బెయిల్‌పై ఉండి రాక్షస పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డికి, వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. 49వ వార్డులో టిడిపి వార్డు ప్రధాన కార్యదర్శి సంగు వాసు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం చేపట్టారు. స్థానిక నూకాంబిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం గంటా మాట్లాడుతూ. టిడిపి, జనసేన కలయికతో రానున్న రోజుల్లో రాష్ట్రానికి శుభసూచకమన్నారు. జై భారత్‌నగర్ గ్రామ అధ్యక్షుడు బొగ్గు శ్రీనుతో కలిసి పనిచేసిన అనుభవం ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నేతలు పాల్గొన్నారు.

**విశాఖ కలెక్టరేట్ :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొడుగు కుమార్, జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి గనగళ్ల సత్య, మోర్తా రాజారావు, తాతాజీ, ధనాల అప్పారావు, వేగి శేషగిరిరావు, నారాయణ, సత్యం పాల్గొన్నారు.

ధ్వంసమైన వరి పంట, మాట్లాడుతున్న రైతులు

## కుటుంబ కక్షలతో పంట ధ్వంసం

**ప్రజాశక్తి-గొలుగొండ:** మండలంలోని రావణాపల్లి పంచాయతీలో 2 ఎకరాల వరి పంటను కుటుంబ కక్షలతో అనిమిరెడ్డి వరహాలు కుటుంబ సభ్యులు అర్ధరాత్రి సమయంలో పొలాన్ని గడ్డి మందుతో నాశనం చేశారని అనిమిరెడ్డి పైడియ్య వాపోయాడు. ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని చేతికి అందివచ్చిన పంటను నాశనం చేశారని విలేకర్ల ముందు కన్నీటి పర్యంతమయ్యాడు. ఇంతకాలం కష్టపడితేనే సంవత్సరం పొడుగునా కడుపు నిండుతుందని, ఏమి తిని బతకాలని బోరున విలపించారు. సుమారు 60 నుండి 70 బస్తాలు పండేవని, లక్షా యాభై వేల రూపాయలు నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందారు. సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి-నక్కపల్లి:**మండలంలోని దేవవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గొర్ల పావని వసంత టెన్నికాయిట్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు దుంగా నాగరాజు, కే.బాబు శుక్రవారం తెలిపారు. పరవాడ మండలం పెదముశిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన టెన్నికాయిట్ అండర్ - 14 విభాగంలో పావని వసంత రాణించి, రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఈ మేరకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి నరసింహమూర్తి, ప్రభావతి పాల్గొన్నారు .

## అక్రమంగా ఇసుక రవాణా

**ప్రజాశక్తి-గొలుగొండ:**మండలంలోని చోద్యం సమీపంలో గెడ్డ వద్ద ఇసుక తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి. తవ్వకాలు చేపట్ట కూడదని అధికారులు హెచ్చరిస్తునప్పటికీ గెడ్డకు ఆనుకొన్ని ఉన్న భూముల్లో తవ్వకాలు చేస్తున్నారు. రైతులు అభ్యంతరం చెబుతుంటే ఇసుక మాఫియా రైతులపై దాడులకు ప్రయత్నిస్తున్నారు. లింగంపేట నూకాలమ్మ దేవస్థానం గుడి వెనుక ఉన్న గెడ్డ నుంచి చోద్యం, లింగంపేట, మల్లంపేట, శ్రీరామపురం, చిన్నయ్యపాలెం, కేడిపేట, కొంగశింగి, పాతకేడిపేట గ్రామాలకు చెందిన ఎడ్ల బళ్లలో ఇసుకను అక్రమంగా ఏజెన్సీ, నర్సీపట్నం ప్రాంతాలకు నిరంతరం రవాణా చేస్తున్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించి బొడ్డేరు బ్రిడ్జి కోతకు గురి కాకుండా కాపాడాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

## మహిళా బిల్లులో షరతులు సరికాదు

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా బిల్లులో షరతులు సరికాదని ఎఐసిసి మహిళా విభాగం కార్యదర్శి హసీనా అన్నారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు నాడు మద్దతు లేకపోవడం వల్ల పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందలేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో కొన్ని షరతులున్నాయని, ఇది పూర్తి స్వేచ్ఛాయుత బిల్లు కాదని అన్నారు. దేశంలో మహిళలు ఎప్పుడైతే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారో, అప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. భూ ఆక్రమణలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెరుగుదల, అదానీ ఆస్తులు పెంచడం వంటి అంశాల పై నుంచి దృష్టి మరల్చడానికే ఈ బిల్లును తీసుకొచ్చారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మహిళలను చులకనగా చూస్తోందని, పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించక పోవటం ఇందుకు నిదర్శనమని అన్నారు. మోడీ తొమ్మిది సంవత్సరాల పాలనలో పత్రికా విలేకరుల ముందుకు వచ్చి మాట్లాడిన సందర్భాలు నాలుగు మాత్రమే ఉన్నాయన్నారు. మణిపూర్ అల్లర్లు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయని, వాటికి పరిష్కారం చూపని స్థితిలో కేంద్రం ఉందని విమర్శించారు. సమావేశంలో ఎపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాంతియా కుమారి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప గోవిందరాజు, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూచి లక్ష్మి, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి సోడదాసి సుధాకర్ పాల్గొన్నారు.

## 1న శ్రమదానానికి సిద్ధమవ్వండి

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** స్వచ్ఛ భారత్ అభియాన్ పిలుపు మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా జివిఎంసి చేపడుతున్న 'ఏక్ తారీక్-ఏక్ గంట్' శ్రమదానానికి అందరూ సిద్ధమవ్వాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 1న ఈ కార్యక్రమం రుషికొండ, ఆర్కే బీచ్ ప్రాంతాలలో ఉంటుందన్నారు.

### సమ్మె విజయవంతంతో

# క్లాప్ డ్రైవర్ల సంబరాలు

హాజరైన వందలాది మంది క్లాప్ డ్రైవర్లు

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** మూడు రోజులుగా జివిఎంసి క్లాప్ డ్రైవర్లు చేస్తున్న సమ్మె విజయవంతమైంది. దీంతో వారు నగరంలో సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జనరల్ బాడీ సమావేశం జరిగింది. క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పి.అనిల్ కుమార్ అధ్యక్షతన సాగిన ఈ సమావేశంలో జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.రాజు, అధ్యక్షులు టి.నూకరాజు, ఉపాధ్యక్షులు సీర రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడారు. ఒప్పందం అంశాలను సవివరంగా కార్మికులకు తెలిపారు. పిఎఫ్, ఇఎస్ఐ రికవరీ పోగా నికర జీతం రూ.13,100 ఇవ్వడానికి, వాహనాల యార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అంగీకారం కుదిరిందన్నారు. యాక్సిడెంట్లు సందర్భంగా ఇవ్వాల్సిన పరిహారం బాధ్యత ఇక యజమానిదేనని తెలిపారు. జీతం స్లిప్, పిఎఫ్ స్లిప్పులు ఇవ్వడానికి అంగీకారం కుదిరిందని చెప్పగా కార్మికులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం కార్మికులు సంబరాలు చేసుకున్నారు. భవిష్యత్తులో క్రమశిక్షణగా పనిచేస్తామని, రూ.18,500 జీతం సాధించుకోవడానికి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సమావేశంలో క్లాప్ డ్రైవర్ల యూనియన్ నాయకులు అశోక్, సురేష్ తదితరులు మాట్లాడారు. 700 మంది కార్మికులు పాల్గొన్నారు. చర్చల్లో పాల్గొన్న ప్రధాన కాంట్రాక్టర్ సునీల్ రెడ్డి, జివిఎంసి ఎడిసి వి.సన్యాసిరావులకు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

# రోడ్డు ప్రమాదంతో న పడ్డ కుటుంబం

తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావు

**-వాహనం ఢీకొనడంతో కుమారునికి తీవ్ర గాయాలు - కెజిహెచ్‌లో ప్లీహం తొలగింపు**
**- అనారోగ్యంతో మంచాన పడ్డ తల్లి- దిగులులో తండ్రి, భార్యా పిల్లలు**
**-దాతల సహాయం కోసం ఎదురుచూపు**

**ప్రజాశక్తి -కొత్తకోట:**రోడ్డు ప్రమాదంలో కుటుంబాన్ని పోషించే కొడుకు తీవ్ర గాయాలు పాలు కావడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఈ కష్టం చాలదు అన్నట్లు అనారోగ్యంతో తల్లి మంచాన పడింది. ఈ బాధల్లో ఏమి చేయాలో తెలియక తండ్రి దిగులుతో ఆందోళన చెందుతున్నాడు. నాన్న దీనస్థితిని చూసి పిల్లల వేధనకు అంతు లేకుండా పోయింది. ఇవన్నీ చూస్తున్న బాధితుడి భార్య కన్నీటి పర్యంతం అవుతోంది. రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో ఓ దీన కుటుంబం వ్యధ ఇదీ...

మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన పడమటి శ్రీనివాసరావు ఎంఎ ఎకనామిక్స్, ఇంగ్లీష్ పూర్తి చేశాడు. శ్రీనివాసరావు విద్యార్థులకు ఉచితంగా ప్రైవేట్లు చెప్పుతూ, ఖాళీ సమయంలో హైస్కూల్‌కి వెళ్ళి పాఠాలు చెబుతూ గ్రామంలో మంచి గుర్తింపు పొందాడు. ఇంటి దగ్గర చిల్లర కొట్టు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇలా జీవితం సాగుతుండగా అనుకోని ప్రమాదం జరిగి అతని జీవితాన్ని తలకిందులు చేసింది. ఈనెల 14న సాయంత్రం ఇంటికి కిరాణా సామాన్లు తీసుకొని వస్తుండగా స్థానిక విస్తర్ల వ్యాపారి వెంకటేశ్వరరావుకు చెందిన వ్యాన్ ఎదురుగా వస్తున్న బస్సును తప్పించ బోయి శ్రీనివాసరావును బలంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయలైన శ్రీనివాసరావుకు విశాఖ కెజిహెచ్‌లో అరుదైన ఆపరేషన్ చేసారు. అతడి పక్క టెముక కింద ప్లీహం పూర్తిగా దెబ్బతింది. దీనిని వైద్యులు పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం శ్రీనివాసరావు మంచానికి పరిమితమయ్యాడు. అతని తల్లి సత్యవతి గుండె సంబంధిత వ్యాధితో మంచం మీద వుంది. వృద్ధుడైన తండ్రి వెంకటరావు దిక్కుతోచని స్థితిలో వున్నాడు. దాతలు స్పందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. తన మిత్రుడు, బంధువు కె.కిరణ్‌కుమార్ గుగూల్ పే నెంబర్‌కు 9885825912 నగదును ఆర్థికం చేయాలని బాధితుడు కోరాడు.

దిగాలుగా కూర్చున్న బాధితుడి తండ్రి, లోపల మంచంపట్టిన తల్లి

### రాత్రి వేళ విధుల్లో..

# పిహెచ్‌సి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం



ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

**ప్రజాశక్తి - చీడికాడ:**నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించవలసిన ఆరోగ్య సిబ్బంది రాత్రి సమయంలో విధులు నిర్వహించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. చీడికాడ మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో రాత్రి, పగలు తేడా లేకుండా రోగులు పిహెచ్‌సికి వస్తుంటారు. ఇలాంటి తరుణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు విధులకు డుమ్మా కొట్టడం గమనార్హం. గురువారం రాత్రి పది గంటలకి ఓ వ్యక్తి తన కుమార్తెకు అనారోగ్యం కారణంగా వైద్యం నిమిత్తం డికాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లాడు. ఆసుపత్రికి వెళితే ఆసుపత్రి గేటుకు తాళం కప్ప వేసి ఉంది.అక్కడే పడుకున్న

### - అవస్థలు పడుతున్న రోగులు

నైట్ వాచ్మెన్‌ను నిద్ర లేపగా ఎవరూ లేరని చెప్పడంతో బాధితుడు ఏమి చేయాలో తెలియలేదు.ఈ స్థితిలో వాచ్మెన్ కి మొర పెట్టుగా స్టాఫ్ నర్స్‌కి అతడు ఫోన్ చేయడంతో కొంత సమయం తర్వాత ఆమె వచ్చింది. ఈ విషయంపై ఆమెను అడగగా ఊర్లోనే అద్దెకుంటున్నానని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానని సమాధానం చెప్పడం విడ్డూరం. ఒకవేళ అదే ఏ పాము కాటుతో ఆసుపత్రికి బాధితులు వస్తే పరిస్థితి ఏమిటని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై పలు ఆరోపణలు వినిస్తున్నాయి.

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఈ విషయంపై మెడికల్ ఆఫీసర్ సునీల్ కుమార్ ని వివరణ అడగగా ఆసుపత్రిలో ముగ్గురు స్టాఫ్ నర్స్ ఉన్నారు. ముగ్గురు సిబ్బంది కూడా ఉన్నారు. అలాగే రాత్రి వీధుల్లో ఒక స్టాఫ్ నర్స్, ఒక ఆయా, ఒక నైట్ వాచ్ మెన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు. ఆస్పత్రిలో నైట్ టైం విధులలో ఉండవలసిన సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.